ప్రజాశక్తి
శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 5 అనంతపురం

29న 'రాజ్యం-విప్లవం' నేటి సమకాలీనతపై సదస్సు

హాజరు కానున్న ప్రొఫెసర్ వికె.రామచంద్రన్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

లెనిన్ శత వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల 29వ తేదీన సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం అశోక్‌నగర్‌లోని అలేఖ్య ఫంక్షన్ హాల్లో సదస్సు నిర్వహిస్తున్నారు. 'రాజ్యం-విప్లవం' నేటి సమకాలీనత అన్న అంశంపై నిర్వహించే సదస్సుకు ముఖ్య వక్తగా కేరళ ప్రభుత్వ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వికె.రామచంద్రన్ హాజరుకానున్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం అయ్యే సదస్సులో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ కోరింది.

పెరిగిన ప్రత్యామ్నాయ సాగు

◆ సబ్సిడీ విత్తనంపై ఆసక్తి కరువు ◆ ముగియనున్న ఖరీఫ్ సీజన్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లాలో ఈ ఏడాది ప్రత్యామ్నాయ పంటలే దిక్కయ్యాయి. సకాలంలో వర్షాలు పడకపోవడంతో ప్రధాన పంట వేరుశనగ సాగు నామామాత్రంగానే అయ్యింది. సాధారణ సాగులో 55 శాతంలోపే వేరుశనగ పంట సాగైంది. ప్రయత్నాయ పంటలు కొన్ని 400 శాతానికిపైగా పెరిగాయి. ప్రభుత్వమిచ్చిన సడ్సీడీ ప్రత్యామ్నాయ విత్తనాలపై రైతులు పెద్దగా ఆసక్తి చూపలేదు.

89 శాతం సాగు

ఈ ఏడాది ఖరీఫ్‌లో 3,46,732 హెక్టార్లు సాగవుతుందని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. అయితే ఖరీఫ్ సాగు అత్యధికం వర్షాధారమే కావడంతోపాటు సాగుకు కీలకమైన జులై నెలలో 61 శాతం వర్షపాతం లోటుంది. దీంతో ప్రధాన పంట వేరుశనగ ఆశించినంత సాగవలేదు. వేరుశనగ సాధారణ సాగు ఖరీఫ్‌లో 1,97,884 హెక్టార్లు అనుకుటంటే విత్తనం పడింది కేవలం 1,08,104 హెక్టార్లు మాత్రమే కంది పంట సాధారణ సాగు 37,367 హెక్టార్లు అయితే సాగైంది 100454 హెక్టార్లు. సాధారణం కంటే 269 శాతం అధికంగా అయింది. ఇక కొర్ర పంట రికార్డు స్థాయిలో సాగైంది. సాధారణ సాగు 2001 హెక్టార్లు అయితే ఈసారి 8827 హెక్టార్లు సాగైంది. అంటే సాధారణం కంటే 441 శాతం అధికంగా కొర్ర పంట సాగైంది. సజ్జ పంట సాధారణ సాగు 1610 హెక్టార్లకుగానూ 3229 హెక్టార్లు సాగైంది. సాధారణం కంటే 201 శాతం అధికంగా అయింది. ప్రధాన పంటల్లో ఈసారి వరి సాగు బాగా పెరిగింది. సాధారణ సాగు జిల్లాలో 18,299 హెక్టార్లకుగానూ 20,789 హెక్టార్లు అయింది. సాధారణం కంటే 114 శాతం అధిక మైంది. పత్తి పంట సాధారణం కంటే తక్కువే అయింది. ఇలా ఈసారి ప్రత్యామ్నాయ పంటల సాగు పెరిగాయి.

ప్రత్యామ్నాయ విత్తనాలు పోలేదు

సీజన్‌లో వర్షాలు సరిగా లేకపోవడంతో ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ విత్తన పంపిణీని ప్రారంభించింది. అనువైన సమయంలో పంపిణీ ప్రారంభం అవలేదు. దీంతో రైతులు బయటే వీటిని కొనుగోలు చేసినట్టు తెలుస్తోంది. ప్రభుత్వం ఈ ఏడాది 27,907 క్వింటాళ్లు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం ద్వారా ఇప్పటి వరకు జరిగిన ప్రత్యామ్నాయ విత్తనాల అమ్మకాలు చూస్తే కేవలం 4984 క్వింటాళు మాత్రమే. నాలుగో వంతు మాత్రమే సబ్సిడీ విత్తనాలను రైతులు తీసుకున్నారు. ఇక ఈ వారంలో ఖరీఫ్ సీజన్ ముగిసి రబీ ప్రారంభం కానుంది. దీంతో ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ కూడా పూర్తవనుంది.

టెక్స్‌టైల్స్ పార్కును అభివృద్ధి చేస్తాం

రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్, గుమ్మఘట్ట

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో పరిశ్రమల అభివద్ధికి ప్రాధాన్యతను ఇస్తున్నామని, అందులో భాగంగా రాయదుర్గం టెక్స్‌టైల్స్ పార్కు అభివృద్ధికి అన్ని చర్యలూ తీసుకుంటామని రాష్ట్ర బిసి సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. రాయదుర్గం మండల పరిధిలోని 74 ఉడేగోళం టెక్స్‌టైల్ పార్క్‌ను గురువారం నాడు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అక్కడి దుస్తుల తయారీ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ టెక్స్‌టైల్ పార్కులో పూర్తిస్థాయి మౌలిక సదుపాయలు కల్పించేలా అన్ని చర్యలూ తీసుకుంటామన్నారు. టెక్స్‌టైల్స్ పార్కులో ఖాళీగా ఉన్న ప్లాట్లను అర్హులకు కేటాయిస్తామన్నారు. గడిచిన 5 ఏళ్లలో ఏమాత్రం అభివద్ధి జరగలేదన్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు నేతత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చేనేత రంగానికి ప్రాముఖ్యత నిస్తోందన్నారు. త్వరలో నూతన టెక్స్‌టైల్స్ పాలసీని తీసుకురానుందన్నారు. పార్కులో నూతన పరిశ్రమల ఏర్పాటుకు అవుత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఉత్పత్తి అవుతున్న వస్త్రాలను త్వరితగతిన అమ్మకం అయ్యేలా తమ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీవో రాణి సుస్మిత, రాయదుర్గం రెడిమేడ్ గార్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు టంకసాల హనుమంతు, టిడిపి మండల కన్వీనర్లు హనుమంతు, హనుమంత్ రెడ్డి, చేనేత, టెక్స్ టైల్స్ పార్క్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గార్మెంట్స్ పరిశ్రమను పరిశీలించిన కార్మికులతో మాట్లాడుతున్న చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ

గోనబావి మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలను పరిశీలిస్తున్న మంత్రి

ఎంజేపీ స్కూల్‌కు రూ.22.50 కోట్లు

గుమ్మఘట్ట : జిల్లాలో అసంపూర్తిగా నిలిచిపోయిన నాలుగు మహాత్మ జ్యోతిబా పూలే హాస్టళ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.79 కోట్లు మంజూరు చేశారని, అందులో రూ.22.50 కోట్లు గోనబావి ఎంజేపీ స్కూల్ నిర్మాణానికి వెచ్చించనున్నట్లు మంత్రి సవితమ్మ తెలిపారు. రాయదుర్గంలోని గోనబావి తాత్కాలిక భవనంలో అసంపూర్తిగా ఉన్న ఎంజెపి పాఠశాల భవనాలను రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుతో కలసి పరిశీలించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 107 బీసీ హాస్టళ్లలో 105 టీడీపీ ప్రభుత్వాల హయాంలో మంజూరు చేసినవేనన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్ బీసీ హాస్టళ్లపై చిన్నచూపు చూశారన్నారు. రాయందుర్గం ఎంజేపీ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరంలోగా విద్యార్థులకు అందుబాటులో తీసుకురానున్నామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గిరి మల్లప్ప, కాలవ సన్నన్న, హనుమంతు, చిన్నికృష్ణ, ఎంఇఒ నాగమణి, డిఎల్‌డిఒ శంకర్, ఎపిఇడబ్ల్యూఐడిసి రమణారెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో నరసింహ మూర్తితో పాటు అధికారులు పాల్గొన్నారు.

చెలామణిలో ఉన్న నాణేలను తీసుకోవాలి

కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కలెక్టర్ వినోద్‌కుమార్

వ్యాపారులు, దుకాణదారులు 1, 2, 5, 10 రూపాయల నాణేలను తప్పని సరిగా తీసుకోవాలని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ సూచించారు. భారత ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముద్రించిన, చెలామణిలో ఉన్న నాణేలను స్వీకరించేందుకు విముఖత చూపించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం 1,2,5,10 రూపాయలు వివిధ పరిమాణాల నాణేలు, థీమ్, డిజైన్ చెలామణిలో ఉన్నాయన్నారు. ఈ నాణేల వాస్తవికతపై కొన్ని వర్గాల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, దీంతో కొందరు వ్యాపారులు, దుకాణదారులు, ప్రజలు నాణేలను స్వీకరించేందుకు విముఖత చూపుతున్నట్లు సమాచారం ఉందన్నారు. వ్యాపారులు, దుకాణదారులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా నాణేలను తప్పని సరిగా తీసుకోవాలన్నారు. నాణేలను తీసుకోకపోతే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నాణేలను తీసుకోకూడదనే ప్రచారాలను ఎవరూ నమ్మొద్దన్నారు.

కణేకల్లు ఎంపిపిగా లీలావతి

ఎంపిపిగా బాధ్యతలు చేపడుతున్న లీలావతి

కణేకల్లు : కణేకల్లు మండల ఎంపిపిగా గురువారం ఉప్పర లీలావతి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంపిపిగా ఉన్న హరిజన సంధ్య వ్యక్తిగత కారణాల వల్ల ఎంపిపి పదవికి రాజీనామా చేశారు. దీంతో వైస్ ఎంపిపి అయిన లీలావతి బాధ్యతలు చేపట్టారు. ఆమెకు ఎంపిడిఒ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ హనుమంతు, మండల పరిషత్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

హామీ ఇచ్చి మాట తప్పుతారా..?

◆ వేతనాలు ఇవ్వకుంటే మళ్లీ సమ్మెలోకి వెళ్తాం ◆ తాగునీటి సరఫరా కార్మికులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సమ్మె సందర్భంగా వేతనాల మంజూరుపై ఇచ్చిన హామీ మేరకు సమ్మె విరమించాం, అయినా ఇప్పటికీ వేతనాలు ఇవ్వకపోవడం సరికాదని సిఐటియు నాయకులు విమర్శించారు. ఉమ్మడి అనంతరం జిల్లాలో శ్రీసత్యసాయి, శ్రీరామ్ రెడ్డి తాగునీటి సరఫరా పథకంలో పనిచేస్తున్న కార్మికులకు బకాయి వేతనాలు చెల్లింపు, సమ్మె కాలపు హామీల అమలుపై గురువారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు మాట్లాడుతూ తాగునీటి సరఫరా కార్మికుల సమ్మె సందర్భంగా వేతనాల మంజూరు, ఇతర సమస్యలు పరిష్కరిస్తామన్న హామీ మేరకు ఆందోళన విరమించామన్నారు. ఇంతవరకు వేతనాలు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. సత్యసాయి తాగునీటి కార్మికులకు మూడు నెలల వేతనాలు చెల్లించారని, శ్రీరామ్ రెడ్డి కార్మికులకు మాత్రం ఒక్క నెల వేతనాలు కూడా చెల్లించలేదన్నారు. చెల్లించిన వేతనాలను కూడా తాగునీ వాటర్ బేస్ విధానంతో ఇస్తామని చెప్పడం మోసం చేయడమే అన్నారు. ఈ విధానం వల్ల కార్మికులకు తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు. మోటార్ రిపేర్‌కి వస్తే 20 రోజులు నెలలు తరబడి మరమ్మతులు చేయని పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి సమయంలో ఈ విధానం అమలు చేస్తే ఇస్తున్న అరకొర వేతనం కూడా చేతికందని పరిస్థితి ఉంటుందన్నారు. పాత విధానంలోనే కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరారు. పూర్తి స్థాయిలో వేతనాలు మంజూరు చేయకుంటే కార్మికులు మళ్లీ సమ్మెలోకి వెళ్లే ఆలోచన చేస్తున్నారని తెలిపారు. స్పందించిన కలెక్టర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరామిరెడ్డి తాగునీటి కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.ఎర్రిస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాము, కోశాధికారి స్వామి, ఉపాధ్యక్షులు నరేష్, సత్యసాయి కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.శ్రీనివాసులు, కోశాధికారి ఎం.శ్రీనివాసులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న జి.ఓబులు

నరికివేసిన చీనీ చెట్లను పరిశీలిస్తున్న పోలీసులు

రెడ్డిపల్లిలో చీనీ చెట్లు నరికివేత

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

పెద్దపప్పూరు మండలం పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో మహిళా రైతు వెంకటలక్ష్మికి చీనీ చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి నరికివేశారు. నాలుగు నెలల వయస్సున్న 80 చీనీ చెట్లను నరికివేశారు. ఈ సందర్భంగా బాధిత మహిళా రైతు మాట్లాడుతూ ఎంతో కష్టపడి సాగు చేసిన చెట్లను నరికివేశారన్నారు. గతంలోనూ తమ మామిడి, చీనీ చెట్లను ఇలాగే నరికారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న సిఐ రామసుబ్బయ్య, ఎస్ఐ గౌస్‌బాషా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత రైతుతో మాట్లాడి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

ఎరువుల పరిశ్రమలో తనిఖీ

ప్రజాశక్తి-శింగనమల

మండలంలోని బండమీదిపల్లి గ్రామం వద్ద ఉన్న ఎరువుల తయారీ కర్మాగారాన్ని గురువారం గుత్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.వెంకటరాముడు తనిఖీ చేశారు. ఆయన స్వర్ణభూమి ఫెర్టిలైజర్స్ ఆర్గానిక్ ఎరువుల తయారీ కర్మాగారాన్ని సందర్శించి లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, గోడౌన్ స్టాక్, ల్యాబ్‌ను పరిశీలించారు.

గుత్తిలో కోతుల బెడద

◆ నివాసాల వద్ద గుంపులుగా వానరాలు ◆ భయాందోళనలో జనం

ప్రజాశక్తి-గుత్తి

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో కోతుల బెడదతో జనం బెంబేలెత్తుతున్నారు. కోతులు ఆహారం కోసం ప్రజలపై దాడులు సైతం చేస్తున్నాయి. వీటిని అడవులు, కొండ ప్రాంతాలకు తరలించడంలో మున్సిపాలిటీ అధికారులు విఫలమవుతున్నారు. పట్టణంలోని కోట ప్రాంతం, మెయిన్ బజార్, బండగేరి, కరణం వీధి, ఎస్సీ కాలనీ, తాడిపత్రి రోడ్డు, జంగాల కాలనీ, మారుతి నగర్, బిసి కాలనీ, బస్టాండ్ ఏరియా, ఎస్బీఐ కాలనీ, అంబేద్కర్ నగర్, ఉప్పరవీధి, జెండా వీధి, కమాటం వీధి, దాసరికాలనీ, చెర్లోపల్లి కాలనీ, గాంధీనగర్, ప్రభుత్వ ఆసుపత్రి, చెట్నేపల్లి, ఎస్ఎస్ పల్లి, గుత్తి ఆర్ఎస్‌లోని మెయిన్ బజార్, తోళ్ల షాపు ఏరియా, రైల్వేస్టేషన్లతో పాటు పలు ప్రాంతాల్లో కోతుల సంచారం అధికంగా ఉంది. కోతులు ఇళ్లలోకి ప్రవేశించి నిత్యావసర సరుకులను ఎత్తుకెళ్లడంతో పాటు ప్రజలపై దాడులు చేస్తున్నాయి. ఒక ఇంటిపై నుంచి మరొక ఇంటిపైకి వెళ్లటానికి విద్యుత్, కేబుల్ వైర్లను పట్టుకుని వేలాడుతున్నాయి. అలా చేయడం వల్ల తీగలు తెగి కిందపడుతున్నాయి. విద్యుత్ స్తంభాలపై కోతులు ఎగురుతుండడంతో వీధి దీపాలు మరమ్మతులకు గురవుతున్నాయి. రైల్వే స్టేషన్ వద్ద ప్రయాణికులపై దాడిచేసి తినుబండారాలను లాక్కెళ్లుతున్నాయి. 10 ఏళ్ల క్రితం ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల ఆందోళన మేరకు కోతుల తరలింపు చర్యలను మున్సిపాల్టీ అధికారులు చేపట్టారు. ఇతర ప్రాంతాల నుంచి కోతులు పట్టేవారిని పిలిపించి ఒకొక్క కోతికి రూ.130 వెచ్చించి వందలాది కోతులను ఆరు విడుతలుగా తరలించారు. బనగానపల్లి, యాగంటి అడవులు, డోను కొండల్లో వదిలివచ్చినట్లు అధికారులు చెప్పారు. అయితే కోతుల తరలింపు చర్యలను నామమాత్రంగా చేపట్టారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కోతలను పూర్తి స్థాయిలో అడవుల్లోకి తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

నివాసాలపై తిరుగుతున్న కోతుల మంద

గ్రంథాలయాల తనిఖీ

గ్రంథాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న అధికారి రమ

ప్రజాశక్తి-పామిడి

మండల వ్యాప్తంగా బకాయి ఉన్న గ్రామపంచాయతీల నుంచి లైబ్రరీ సెస్సు వసూలు చేయించాలని గ్రంథాలయ అధికారులను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ ఆదేశించారు. స్థానిక గవర్నమెంట్ టిసి హైస్కూల్ వద్ద ఉన్న గ్రంథాలయ భవనాన్ని గురువారం సందర్శించారు. వార్షిక తనిఖీలో భాగంగా రికార్డులు, పుస్తకాలను పరిశీలించారు. కార్యక్రమంలో వెంకటలక్ష్మి, పాఠకులు పాల్గొన్నారు.

గార్లదిన్నె : స్థానిక గ్రంథాలయాన్ని గురువారం జిల్లా గ్రంథాలయ శాఖ అధికారి రమ సందర్శించి రికార్డులను పరిశీలించారు. రమ మాట్లాడుతూ గ్రంథాలయ సభ్యత్వం పెంచాలని, పంచాయతీ అధికారులతో మాట్లాడి గ్రంథాలయ సెస్సు గురించి కట్టించాలని గ్రంథాలయ అధికారిణికి సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కెఎం.శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందని మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి తెలిపారు. మండలంలోని పిల్లలపల్లి గ్రామంలో గురువార స్వర్ణాంధ్ర-2047, ఇది మంచి ప్రభుత్వం, స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలను ఉద్దేశించి గ్రామసభ నిర్వహించారు. ప్రభుత్వం ఈ వంద రోజులు ఏ ఏ అభివృద్ధి పనులు చేశారో ఆమె వివరించారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే గ్రామాల్లో అభివృద్ధి తప్పనిసరి అన్నారు. ప్రజల సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. గ్రామసభలో ఎంపిడిఒ దాసానాయక్, సర్పంచి గోవిందప్ప, ఏవో నందకిషోర్, పంచాయతీ కార్యదర్శి కవిత, ఉపాధి, సచివాలయం, వెలుగు, ఐసిడిఎస్ ఉద్యోగులు, టిడిపి నాయకులు లక్ష్మీపతి, హనుమంతరాయుడు, రాము, ఎస్ఎంసి ఛైర్మన్ నాగప్ప, చెన్నమల్లప్ప, పాల్గొన్నారు. అనంతరం సంతేకొండాపురం పంచాయతీలో సర్పంచి వనిత మల్లికార్జున, ప్రత్యేక అధికారి విజయ్‌కృష్ణ ఆధ్వర్యంలో 'స్వర్ణాంధ్ర-2047' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత, సచివాలయ సిబ్బంది, నాయకులు పెంకుల మల్లికార్జున, ఓబులేష్, కరేగౌడ్, ఎస్ఎంసి ఛైర్మన్ సోమశేఖర్, నల్లమల్ల, అక్కన్న, చెన్నమల్ల, హనుమంతరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద కేంద్రాల పరిశీలన

చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ

ప్రజాశక్తి- కుందుర్పి

స్వచ్ఛత హి సేవ ద్వారా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ఎంపిడిఒ లక్ష్మినరసింహ తెలిపారు. ఆయన మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వాడకంలోకి తీసుకు వచ్చామన్నారు. మండలంలోని ఎర్రగుంట, కరిగానపల్లి, బెస్తరపల్లి, మలయనూరు గ్రామాల్లో చెత్త నుంచి సంపద కేంద్రాలను గురువారం ఆయన సందర్శించారు. అలాగే స్వచ్ఛత వల్ల కలిగే లాభాలు, ప్లాస్టిక్ వాడకం ద్వారా కలిగే నష్టంపై జూనియర్ కళాశాల, హైస్కూల్, కెజిబివిలో విద్యార్థులకు వివరించారు. శానిటరీ వర్కర్స్‌కు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలిపారు. అనంతరం విద్యార్థుల తో కలిసి ర్యాలీ చేపట్టి మానవహారంగా ఏర్పడి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంఇఒలు ఓబుళపతి, తిప్పేస్వామి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మహేశ్వర్, అధ్యాపకులు, కుందుర్పి పంచాయతీ కార్యదర్శి మహబూబ్‌బాషా, రామాంజనే యులు, బెస్తరపల్లి రాజేష్, అశోక్, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ పి.నాగేంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.

డీటీ శ్రీనివాసమూర్తిని సన్మానిస్తున్న నాయకులు

నార్పల డీటీగా శ్రీనివాస్‌మూర్తి

నార్పల : మండల డిప్యూటీ తహశీల్దార్(డీటీ)గా గురువారం శ్రీనివాస్‌మూర్తి బాధ్యతలు చేపట్టారు. నూతన డీటీని సిద్ధరాచర్ల సర్పంచి సాకే రామాంజనేయులు, వేదాంతం మోహన్, ప్రభుదాస్, దళిత సంఘం నాయకుడు పుల్లప్ప, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. డీటీ మాట్లాడుతూ ప్రజలు, రైతులకు అందుబాటులో ఉంటూ విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తానని, అర్హులకు న్యాయం చేస్తానని తెలిపారు.

రైతు, కూలీల సమస్యలపై పోరాటం : సిపిఎం

ప్రజాశక్తి-యల్లనూరు

మహాసభల్లో పాల్గొన్న సిపిఎం నాయకులు

మండలంలో రైతులు, కూలీలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై పోరాటం సాగిస్తామని సిపిఎం నాయకులు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో సిపిఎం నాయకులు సూరి ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు రాజారామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు, కూలీలు, కార్మికులు, ప్రజలపై నిరంతర పోరాటం సాగిస్తామన్నారు. తాడపత్రి బ్రాంచ్ ఆయకట్టులో ఉన్న 8,9 డిస్ట్రిబ్యూటర్లకు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 85 నిట్టూరు లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టం పనులను వెంటనే పూర్తి చేసి ఆ ప్రాంత రైతులకు సాగు నీరు అందించాలన్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో రైతులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. మండల వ్యాప్తంగా అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. వీటితో పాటు ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శిగా గాలి రమేష్, కమిటీ సభ్యులుగా పి.ఓబులేశు, సాయి, సూరి అలివేలమ్మలను ఎన్నుకున్నారు.

నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా : ఎమ్మెల్యే



మహిళా సంఘాలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జయరామ్

ప్రజాశక్తి-గుత్తి

ఎమ్మెల్యే టికెట్ కేటాయించిన 30 రోజుల్లోనే తనను గెలిపించిన గుంతకల్లు నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. మండలంలోని జక్కలచెరువు గ్రామంలో గురువారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జయరాం, టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వెంకట శివుడుయాదవ్, నాయకులు గుమ్మనూరు ఈశ్వర్, గుమ్మనూరు నారాయణ, గుమ్మనూరు నారాయణస్వామి, డాక్టర్ హిమబిందు, జనసేన నియోజకవర్గ బాధ్యులు వాసగిరి మణికంఠ హాజరయ్యారు. వారు ముందుగా గ్రామంలోని రంగనాథస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సీసీ రహదారి పనులను ప్రారంభించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అనంతరం ఎంపిడిఒ శివాజీరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం చంద్రబాబు దశలవారీగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పథకం అమలు చేస్తారని తెలిపారు. ప్రజల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 173 అన్న క్యాంటీన్లను ప్రారంభించారని, త్వరలో మరో 20 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తారని తెలిపారు. మండలానికి రూ.3 కోట్లు మంజూరయ్యాయని ఆ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని, సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. అనంతరం డ్వాక్రా సంఘాలకు మంజూరైన రుణాలకు సంబంధించిన చెక్కును మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను జక్కలచెరువు టిడిపి యువత గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఓబులేసు, ఎంపిటిసిలు జింకల నారాయణస్వామి, ఎం.ధనంజయ, సర్పంచులు పి.భరత్ కుమార్, యు.రామలింగమయ్య, సుహాసిని, మండల, పట్టణ కన్వీనర్లు బర్దివలి, ఎంకె.చౌదరి, నాయకులు జక్కలచెరువు ప్రతాప్, గోవిందు, కోనంకి కృష్ణ, సి.లక్ష్మణ్ చౌదరి, సాల్మన్ రాజా, బి.వేణుగోపాల్, మాజీ సర్పంచి లక్ష్మీనారాయణమ్మ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మంత్రి సవితకు వినతుల వెల్లువ

మంత్రి సవితకు వినతి ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత గురువారం రాయదుర్గంలో పర్యటించగా వివిధ సంఘాల ఆధ్వర్యంలో వినతులు వెల్లువెత్తాయి. అందులో నియోజకవర్గంలోని బిసి సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు ఆధ్వర్యంలో మంత్రి సవితకు వినతిపత్రం అందజేశారు. శివ మాట్లాడుతూ గుమ్మగట్టలో గురుకుల పాఠశాల భవనానికి నిధుల మంజూరు, కణేకల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు, ఎస్సీ బాలికల వసతి గృహం పునఃప్రారంభం, డి.హీరేహాళ్‌లో జూనియర్ కళాశాలకు సొంత భవన నిర్మాణం, తదితర వాటిపై విన్నవించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వలి, గౌతమ్, అజయ్, గణేష్, ఎఐఎస్ఎఫ్ నాయకులు శశికుమార్, దినకర్, మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

కరోనా సమయంలో మున్సిపాలిటీలో పని చేసిన 20 మందిని అవుట్ సోర్సింగ్ కార్మికులుగా విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎటిఎం నాగరాజు ఆధ్వర్యంలో మంత్రి సవితకు వినతి పత్రం అందజేశారు. పట్టణ విస్తీర్ణం, జనాభా పెరిగిన దృష్ట్యా రెగ్యులర్ కార్మికులపై పని భారం పెరిగిన కారణంగా ఈ 20 మందిని అవుట్ సోర్సింగ్ కార్మికులుగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, కార్మికులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సమస్యలపై మంత్రికి వినతి

చేనేత కార్మికుల సమస్యలపై ఎపి చేనేత కార్మిక సంఘం రాయదుర్గం శాఖ ఆధ్వర్యంలో మంత్రి సవితకు విన్నవించారు. సంఘం మండల అధ్యక్షుడు జి.మధు మాట్లాడుతూ రాయదుర్గంలో గార్మెంట్స్ తరువాతి స్థానం చేనేత పరిశ్రమదే. చాలా మందికి గుర్తింపు కార్డులు లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. తక్షణమే గుర్తింపు కార్డులు, 3 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలం, ఇళ్ల నిర్మాణం, వర్క్ షెడ్‌కు రూ. 2 లక్షలు, రూ. 2 లక్షల ఆరోగ్య బీమా, అద్దె ఇళ్లల్లో మగ్గం నేసే వారికి వంద యూనిట్ల ఉచిత విద్యుత్, ముద్ర రుణాలు మంజూరు చేసి రాయితీ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజలకు మేలు చేస్తున్నా సహించరా..?

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను అందిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు మంచి చేస్తున్నా సహించలేని స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శించారు. గురువారం నాడు నారాయణపురం పంచాయతీలోని స్టాలిన్ నగర్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వినోద్ కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ వైసిపి ఐదేళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో చేసిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి కోట్లాదిమంది అత్యంత పవిత్రంగా భావించే తిరుమల లడ్డూని కలుషితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నారాయణపురం పంచాయతీలో రూ.50 లక్షలతో రోడ్డు నిర్మాణం, రూ.ఐదు కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసంత కుమార్, తహశీల్దార్ హరి కుమార్, ఎంపీడీవో పుల్లయ్య, ప్రత్యేక అధికారి సురేష్, పంచాయతీ సెక్రటరీ అశోక్ బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు ఆదినారాయణ, ఆదెన్న, రాయల్ మురళి, అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ జెఎల్ మురళీధర్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పక్కన కంపచెట్లు తొలగించరా..?

ప్రజాశక్తి-శింగనమల

రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లు

రోడ్డు ప్రమాదాలు జరిగితే తప్ప కంపచెట్లు తొలగించరా అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ ప్రశ్నించారు. శింగనమలలో గురువారం ఆయన మాట్లాడుతూ మండలం లోని తరిమెల గ్రామం నుంచి శింగనమల వచ్చే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా దట్టంగా ఏపుగా పెరిగిన కంపచెట్లతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తుందని తెలిపారు. అలాగే నిదనవాడ గ్రామం నుంచి ఆనందరావుపేట గ్రామం మెయిన్ రోడ్డు రస్తాకు ఇరువైపులా ముళ్ల పొదలు ఏపుగా పెరగడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. గతంలో ఆనందరావుపేట గ్రామంలో ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లకు ఇరువైపులా ముళ్లపొదలను తొలగించాలని, లేనిచో ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఆయనతో పాటు సుంకన్న, కొండారెడ్డి, సూర్యప్రకాష్, రామాంజనేయులు, శ్రీనివాసులు, ఎర్రిస్వామి, ధనాంజనేయులు, కుళ్లాయిస్వామి, లక్ష్మీనారాయణ, వెంకటనారాయణ, నాగేంద్ర, వెంకటస్వామి, ఆంజనేయులు ఉన్నారు.

వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

వైసిపి జిల్లా అధ్యక్షుడు 'అనంత'కు సన్మానం

ప్రజాశక్తి-పామిడి

మండల వైసిపి సీనియర్ నాయకులు గురువారం అనంతపురం నగరంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పూలబొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ కత్రిమల చెన్నకేశవ రెడ్డి, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, నాగూరు ఈశ్వర్‌రెడ్డి, ఎద్దులపల్లి బాబురెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి, మీసాలు రామచంద్ర, సుధాకర్, చంద్రారెడ్డి, నారాయణస్వామి, నరసింహ, రామురెడ్డి, బైరెడ్డి, గజనాంపల్లి దేవేంద్ర, ధనారెడ్డి, జానారెడ్డి, రామకృష్ణారెడ్డి, మహేష్‌రెడ్డి, కొండాపురం కాశీం, దేవేంద్ర, గొర్ల సుంకన్న, బాలకృష్ణ, పుల్లయ్య, గోపాల్, వెంకటేష్‌నాయక్, గజనాంపల్లి రమేష్, నాగేష్, మైనార్టీ నాయకులు రజాక్, మల్లి, హరి, రామిరెడ్డి, తిరుమలరెడ్డి, హనుమంతురెడ్డి, శివారెడ్డి, గౌరప్ప, లాలప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఇది చేతల ప్రభుత్వం : ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

ఎమ్మెల్యే శ్రావణి శ్రీకి స్వాగతం పలుకుతున్న టిడిపి శ్రేణులు

తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని జనశక్తి నగర్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గోకులం షెడ్లు, డ్రెయినేజీలు, సీసీ రోడ్లు మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పసుపుల శ్రీరామరెడ్డి, పసుపుల హనుమంత రెడ్డి, ఓబుళపతి, ఆదినారాయణ, బాబా ఫక్రుద్దీన్, వలి, తహశీల్దార్ పుణ్యవతి, ఎంపీడీవో తేజోష్ణ, ఎపిఎం శ్రీనివాసులు, సిఐ కరుణాకర్ పాల్గొన్నారు.

ఎంపిని కలిసిన లక్ష్మీనరసింహులు

అనంతపురం : నగరంలోని ఎంపి కార్యాలయంలో గురువారం ఎంపి అంబికా లక్ష్మీనారాయణను పద్మశాలి వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మెంబర్ పోతుల లక్ష్మినరసింహులు మర్యాదపూర్వకంగా కలిపారు. ఎంపికి పూలబొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన ఎంపికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.



ఎంపికి పూలబొకే ఇస్తున్న లక్ష్మినరసింహులు

యూరియా కోసం క్యూకట్టిన రైతులు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

యూరియా కోసం క్యూ కట్టిన రైతులు

మండల వ్యాప్తంగా తుంగభద్ర ఆయకట్టు కింద వరి పంట సాగు చేసిన రైతులు యూరియా కోసం గురువారం మండలంలోని ఉద్దేహాల్ సొసైటీ వద్ద బారులు తీరారు. ఒక రైతుకు ఒక ఆధార్ కార్డుకు కేవలం 5 బస్తాలే యూరియా ఇస్తామని సొసైటీ అధికారి హనుమంత రాయుడు తెలిపారు. దీంతో రైతులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఎకరాకు 2 బస్తాలు వేయాల్సి ఉంటుంది. ఐదెకరాల్లో పంట సాగు చేస్తే 10 బస్తాల యూరియా అవసరముంటే 5 బస్తాలు ఇస్తే ఎలా అని అధికారులను ప్రశ్నించారు. ఉదయం నుంచి వరుసలో నిలబడినా సాయంత్రం వరకూ టోకెన్ రాలేదని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రైతులు సైతం క్యూలో నిల్చొన్నా యూరియా దొరకడం లేదని వాపోయారు. ఈ విషయమై వ్యవసాయ అధికారిణి వివరణ కోరగా స్టాక్ ఉన్నంత వరకే ఇస్తామని, త్వరలో స్టాక్ వస్తుందని తెలిపారు.

వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం

బొమ్మనహాల్ : మండలంలోని గోవిందవాడ జడ్పీ హైస్కూల్‌లో శుద్ధి నీటి ప్లాంట్ ఏర్పాటు చేస్తామని నంద్యాలకు చెందిన అన్వర్ బాషా హామీ ఇచ్చినట్లు స్థానిక టిడిపి సోమనాథ్ గౌడ్ తెలిపారు. గ్రామంలో ఓ కార్యక్రమానికి హాజరైన అన్వర్‌బాషా వారి కంపెనీ తరపున వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారన్నారు

వాలీబాల్ పోటీల్లో విజయం

పుట్లూరు : నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో భాగంగా గురువారం నిర్వహించిన అండర్-14 బాలుర విభాగం వాలీబాల్ పోటీల్లో పుట్లూరు విద్యార్థులు విజేతగా నిలిచారు. గెలిచిన క్రీడాకారులను హెచ్ఎం ఓబుల్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. వీరు జిల్లా స్థాయి పోటీల్లో కూడా గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

ఈకేవైసీ 85శాతం పూర్తి

బ్రహ్మసముద్రం : ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మండల వ్యాప్తంగా రైతుల ఈకేవైసీ 85 శాతం పూర్తయిందని మండల వ్యవసాయ అధికారిణి సరిత తెలిపారు. ఆమె గురువారం మండలంలోని 14 సచివాలయాల పరిధిలో ఈకేవైసీ ప్రక్రియను పరిశీలించి మాట్లాడారు. ఈక్రాప్ బుకింగ్‌తో పాటు ఈకేవైసీ చేయించు కున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ రాయితీ, పథకాలు అందుతాయన్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటివరకూ ఖరీఫ్ సాగు కింద 9,675 మంది రైతులకు 35,550 ఎకరాల్లో పంట నమోదు చేశామ న్నారు. అందులో 8051 మంది రైతులు 29,929 ఎకరాలు ఈకేవైసీ పూర్తయిందన్నారు.

ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తాం

ప్రజాశక్తి-అనంతపురం

వేమన

ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటం చేస్తామని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర నాయకుడు వేమన తెలిపారు. గత 22, 23 తేదీల్లో విజయవాడలో జరిగిన సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాల్లో జిల్లా విద్యార్థి సంఘం నాయకుడు వేమనకు రాష్ట్ర కమిటీలో అవకాశం ఇచ్చారు. వేమన మాట్లాడుతూ ఇక నుంచి విద్యార్థుల సమస్యలతో పాటు ప్రజా సమస్యలపై శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. ఉమ్మడి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

వరద బాధితులకు అంగన్వాడీల చేయూత

రాయదుర్గం : విజయవాడ వరదల బాధితులకు రాయదుర్గం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు ఆర్థికసాయం చేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రజల నుంచి రూ. 1,50,073 సేకరించారు. ఈ మొత్తాన్ని గురువారం యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శకుంతల, రమాదేవిలకు సెక్టార్ లీడర్లతో కలిసి అందజేశారు. వారు మాట్లాడుతూ ఈ నిధిని రాష్ట్ర కమిటీ తరపున సిఎం సహాయనిధికి అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి గోవిందమ్మ, మేరీ, రాధ, సెక్టార్ లీడర్లు రాధిక, మెహ్రూన్, రుద్రమ్మ, లలితమ్మ, చంద్రకళ, అనురాధ, రూప, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

ఎయిడ్స్‌కు మందు లేదు-నివారణ ఒక్కటే మార్గం అని కళ్యాణదుర్గం రిడ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ మహేష్ తెలిపారు. స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గురువారం ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి/ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యాధి సంక్రమణ, లక్షణాలు, నివారణ, జాగ్రత్తలు, మందులు తదితర అంశాలను వివరించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపవద్దన్నారు. అలాగే క్షయ, సుఖ వ్యాధులు, చికిత్స గురించి తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సౌభాగ్యలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ రామలక్ష్మి, రిడ్స్ సిబ్బంది వరలక్ష్మి, పద్మ, నీలవతి, మారెక్క, లక్ష్మిదేవి, చంద్ర పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ చేపట్టిన విద్యార్థినులు

రైతు కుటుంబానికి న్యాయం జరిగేంత వరకూ పోరాటం

ప్రజాశక్తి-పామిడి

రైతు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎపి రైతు సంఘం నాయకులు

రైతు కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన రైతు సూర్యనారాయణ భార్య ఈశ్వరమ్మ, కొడుకులు హేమంత్, నరేంద్రలను గురువారం ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఇల్లూరు నల్లప్ప, శివారెడ్డి, మల్లేష్ పరామర్శించారు. చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రైతు కుటుంబానికి న్యాయం జరిగేంత వరకూ పోరాటం చేస్తామన్నారు. బాధిత కుటుంబానికి రైతు సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రైతు సూర్యనారాయణ ఆత్మహత్యకు కారణమైన బూదేడు గ్రామ వీఆర్వోను సస్పెండ్ చేయాలని, పట్టాదారు పాసు పుస్తకం సమస్యను వెంటనే పరిష్కరించి, రైతు కుటుంబానికి రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వేలాది మంది రైతులు భూ సమస్యలపై అధికారుల చుట్టూ తిరుగుతున్నా, కొందరు రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకుల జోక్యంతో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలు పరిష్కారం చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వ్యాసరచన పోటీలు

నార్పల : స్వచ్ఛత హి సేవ-2024 కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని సిద్ధరాచర్ల గ్రామపంచాయతీలోని దుర్గం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి సాకే రామాంజనేయులు, హెచ్ఎం నాగార్జునరెడ్డి, ఉపాధ్యాయులు ఇందిర, వెంకటేశులు, వెల్ఫేర్ అసిస్టెంట్ లోకేష్, అంగన్వాడీ టీచర్ బాలమ్మ, హెల్పర్ పెద్దక్క, తదితరులు పాల్గొన్నారు

స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనే ప్రభుత్వ ధ్యేయం

ఉరవకొండ : స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనే సిఎం చంద్రబాబు ధ్యేయమని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బాణాల రాజశేఖర్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్, డిగ్రీ కళాశాలతో పాటు ఐటిఐ కళాశాలలో గురువారం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-2047 కార్యక్రమం నిర్వహించారు. రాజశేఖర్ మాట్లాడుతూ భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని సిఎం చంద్రబాబు రాష్ట్ర శ్రేయస్సు కోసం విజన్-2047 ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఇందులో ప్రతి ఒక్కరూ అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు హిరణ్య, వినయ్‌నాయక్, శివ, ఆనంద్ పాల్గొన్నారు.

పౌష్టికాహార మాసోత్సవాలు

బెళుగుప్ప : స్థానిక అంగన్వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ మాట్లాడుతూ మనకు అందుబాటులో లభించే తాజా ఆకుకూరలు, కాయగూరలు, పప్పుదినుసులు, మాంసకృత్తులు తీసుకోవాలన్నారు. అవసరం మేరకు తగిన మోతాదులో పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పలు రుగ్మతలు దూరమవుతాయని తెలిపారు. కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పంపిణీ చేసే బాలామృతం, పాలు, కోడిగుడ్లు అదనపు ఆహారంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షులు సత్యవతి, సెక్టార్ లీడర్లు తిలోత్తమ, మారుతమ్మ, అలివేలమ్మ, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యం

ప్రజాశక్తి-శింగనమల

శింగనమలలో పోస్టర్లు అందజేస్తున్న టిడిపి నాయకులు

రాష్ట్ర అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యమని టిడిపి సీనియర్ నాయకుడు అట్టే రామాంజనేయులు తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలం లోని శోధనపల్లి గ్రామంలో సచివాలయ ఉద్యోగులు, కూటమి నాయకులు ఇంటింటికీ వెళ్లి ఈ వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఇళ్ల గోడలకు 'ఇది మంచి ప్రభుత్వం' స్టిక్కర్లను అంతికించారు. రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నా సిఎం చంద్రబాబు మెరుగైన పాలన అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏటి శివారెడ్డి, పేట ప్రసాద్‌రెడ్డి, ఏకిల ఆదినారాయణ, సచివాలయ ఇంజినీర్ ప్రణవిత, మహిళా పోలీస్ నాగవేణి, టిడిపి కార్యకర్తలు అట్టే శంకర, అట్టే పుల్లయ్య, శ్రీనివాసులు, కంబయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు : మండల పరిధిలోని వెన్నపూసపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. 100 రోజుల కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు భైరవేశ్వరుడు, పంచాయతీ కార్యదర్శి మాబు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-గుత్తి

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని కేంద్రీయ విద్యాలయలో పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్‌మియా మాట్లాడుతూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తబుట్టలో మాత్రమే వేయాలన్నారు. విద్యార్థి దశ నుంచే పరిశుభ్రతకు సంబంధించిన అలవాట్లను మెరుగుపరచుకోవాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా, హెల్త్ అసిస్టెంట్ మెట్టికల్లు, శానిటరీ కార్యదర్శులు పి.సురేష్‌బాబు, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పామిడి : పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని ఈవోఆర్‌డి శశికళ పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం ఈవోఆర్‌డి శశికళ, పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ పరిధిలో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ వేశారు. స్వచ్ఛాంధ్ర మిషన్ ద్వారా స్వచ్ఛభారత్‌కు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. పారిశుధ్య కార్మికులు మురికి కాలువల్లో పూడిక, చెత్తచెదారం తొలగించారు. కార్యక్రమంలో పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాయదుర్గం : స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని వారపు సంత మైదానంలో పారిశుధ్యం చర్యలు చేపట్టారు. అలాగే మున్సిపల్ కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప హాజరయ్యారు. పలు సచివాలయాలకు వెళ్లి మొక్కలు నాటారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర, కౌన్సిలర్లు గౌని లావణ్య, బండి అజయ్, వైసిపి నాయకులు పొరాలు శివ, గౌని శ్రీరామిరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుత్తి కేంద్రీయ విద్యాలయలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సామూహిక సీమంతాలు

గార్లదిన్నె : స్థానిక కమ్యూనిటీ హాల్‌లో గురువారం ఐసిడిఎస్ సిడిపిఒ ఉమాశంకర్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు చీర, పండ్లు, పూలు సమర్పించి సంప్రదాయబద్ధంగా పేరంటం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వాణిశ్రీ, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రామ్మోహన్, అంగన్వాడీ కార్యకర్తలు లలితమ్మ, విజయలక్ష్మి, అరుణ, హెల్పర్లు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన ఎండియు ఆపరేటర్లు

పామిడి : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఎండియు ఆపరేటర్లు తహశీల్దార్ శ్రీధర్‌మూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బషీర్, శివయ్య, సురేష్, వినోద్, కుమార్, ఎర్రిస్వామి, శివకృష్ణ, రామాంజనేయులు, వెంకటేశు, తదితరులు పాల్గొన్నారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు కార్మికుల సన్మానం

గుత్తి : ఇటీవల పట్టణంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మహబూబ్ బాషాను గురువారం మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులు ఘనంగా సన్మానించారు. ఆయనకు శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో శానిటరీ కార్యదర్శులు పి.సురేష్‌బాబు, దుర్గాప్రసాద్, పారిశుధ్య కాంట్రాక్టు కార్మికుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.సూర్యనారాయణ, ఎన్.రామాంజనేయులు, నాయకులు మహేష్, బి.నాగేంద్ర, బాలు, ఈశ్వరయ్య, టి.సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలి

కుందుర్పి : రాజ్యాంగ నిర్మాత బిఆర్. అంబేద్కర్‌ను కించపరిచేలా మాట్లాడిన ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజుపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి మాట్లాడుతూ పదవీ అహంకారంతో ఎమ్మెల్యే రఘురామ అంబేద్కర్‌ను అవమానపరిచేలా మాట్లాడడం అమానుషమని, అతడిని ఎమ్మెల్యే పదవి నుంచి తక్షణమే తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించాలని కోరారు. లేనిచో ఎమ్మార్పీఎస్ తరపున ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. హెడ్ కానిస్టేబుల్ అక్కులన్నకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రామన్న, బాబు, చాంద్‌బాషా, మారుతి, హరీష్, హనుమప్ప, నర్సింహులు, తిప్పేస్వామి, గంపల రామాంజనేయులు, నాగేంద్ర, హనుమంతరాయుడు, రవి, తదితరులు పాల్గొన్నారు.

In The Court of The Prl. District Judge, Ananthapuramu
G.W.O.P. No: 52/2024
(in Tha Matter of Permission to Sell The Property of The Minors G.Urmila Unnati and G.Sresth Manjunath Reddy)
Between
Rendeddula Anitha W/o Late Gandhaveeti Srinath Reddy R/of D.No:2/31, Gandluru Village, Kondapuram Mandal, Y.S.R Kadapa Dist. **...Petitioner**
And
Nil **...Respondant**

ప్రకటన

ఇందుమూలముగా యావన్మమందికి తెలియజేయడం ఏమనగా పై నెంబరు కేసులో మైనర్లు అయిన **G.Urmila Unnati and G.Sresth Manjunath Reddy** లకు సంబంధించిన ఆస్తిని అమ్ముటకు పై కోర్టులో అర్జీదారురాలు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరి కేసు 30/09/2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలున్నచో స్వతహాగా గానీ, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై తెలపుకొనవలెను. లేని యెడల పై కేసు అర్జీదారురాలు పరముగా తీర్మానింతురని తెల్పడమైనది.

SCHEDULE

Property situated within RD & SRD of Ananthapuramu within the limits of Rachanapalli village and panchayat area.
Babu: Govt. Dry, **Sy.No.** 133/7, **Extent:**Ac.2-43 cents paiki, **Ac.** 0.05.88, **Hs.**0.023, **Plot No.6**
Bounded by:East : Plot No.7 of Devarakonda Naganna; **South :** Bellary Road; **West:** Plot No.5; **North :** Plot No.9 of Chandra Sekhar.
In between measuring:
East -West : On Southern side : 44.6 feet or 13.60 Mtrs; **East-West :** On Northern side : 40.9 feet or 12.47 Mtrs; **North-South:** On Eastern side 60 feet or 18.30 Mtrs.**North-South :** On Western side :59.8 feet or 18.23Mtrs.
Total area:284.52 Sq.yards

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
హంపాపురం ఆదినారాయణ,
అడ్వకేటు, అనంతపురం. సెల్:9704282445

In The Court of The IInd Add. Junior Civil Judge, Ananthapuramu
O.S.No:570/2021
Between:
G.Sai Kumar **...Plaintiff**
And
Raja Gopal (died by L.Rs)
1.Bestha Jayasudha, 2.Bestha Nirosha **...Defendants**

Notice to Defendant No:1 & 2

D1:Bestha Jayasudha W/o B.Raja Gopal
D2:Bestha Nirosha D/o B.Raja Gopal,W/o Bestha Harikrishna,Both are R/at D.No:13-2-180-26, Rajahamsa Paradise, Shridi Nagar, Ananthapuramu Town.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 03/10/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
B.VIJAYA KUMAR, B.SRI HARI
Advocates, Ananthapuram.